క్లుప్తంగా

అంత్యక్రియలకు ఆర్థిక సాయం


ఆర్థిక సాయం ఇస్తున్న తహసీల్దార్

సైదాపురం: మండల కేంద్రంలో వీఆర్‌ఏగా పనిచేస్తున్న మగ్గం అంకయ్య శనివారం మృతిచెందారు. విషయం తెలిసి తహసీల్దార్ సుభద్ర మృతుని ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సాయాన్ని మృతుని భార్యకు తహసీల్దార్ అందజేశారు.

నేలపట్టులో వలస పక్షుల దినోత్సవం


విజేత విద్యార్థులతో ఫారెస్ట్ అధికారులు

దొరవారిసత్రం: నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో శనివారం ప్రపంచ వలస పక్షుల దినోత్సవాన్ని స్థానిక వన్యప్రాణి విభాగం అధికారులు నిర్వహించారు. డీవీ సత్రం బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ సౌజన్య అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఫారెస్ట్ సిబ్బంది, టీచర్లు పాల్గొన్నారు.

వేడుకగా పెరటాసి పూజలు


పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎంపీపీ

ఓజిలి: మండలంలోని భట్లకనుపూరు ఎస్సీ కాలనీలో శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెరటాసి మాసం చివరి శనివారం కావడంతో ఆలయంలో వేదపండితులు స్వామి వారికి ఉదయం పాలాభిషేకం, మధ్యాహ్నం సుదర్శన హోమం, మహా నివేదన నిర్వహించారు. స్వామి వారికి ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. సాయంత్రం స్వామివారి కల్యాణాన్ని కనులపండువగా చేశారు.

ఉత్పత్తులపై దృష్టి సారించాలి


మాట్లాడుతున్న డాక్టర్ శ్రీధర్

వెంకటగిరి రూరల్: రైతులకు పండ్లు, కూరగాయల పంటలతోపాటు పప్పు ధాన్యాల పంటలపై కూడా దృష్టి సారించి ఉత్పత్తులను పెంపొందించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ అన్నారు. పట్టణంలోని కృషివిజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ అనసూయ, కేవీకే శాస్త్రవేత్తలు విజయశ్రీ, తిరుపాల్, నాగార్జునరెడ్డి, రాజీవన, వ్యవసాయశాఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నరసింహస్వామి అలంకారంలో శ్రీవారు


అన్నదానం చేస్తున్న దృశ్యం

సూళ్లూరుపేట: పట్టణంలోని శ్రీమద్వేంకట రామమూర్తుల దేవస్థానంలో వేంకటేశ్వరస్వామిని నరసింహస్వామి అలంకారంతో అలంకరించారు. పెరటాసి నెల నాలుగో శనివారం సందర్భంగా స్వామివారికి పూజలు చేశారు. భక్తులు బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు.

కండలేరులో 59.500టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం 59.500 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ గజేంద్రరెడ్డి తెలిపారు. సోమశిల జలాశయం నుంచి కండలేరుకు 3,400 క్యూసెక్కుల నీరు చేరుతుందన్నారు. కండలేరు నుంచి సత్యసాయి గంగ కాలువకు 1,700, పిన్నేరు కాలువకు 200, లోలెవల్ కాలువకు 40, హైలెవల్ కాలువకు 200, మొదటి బ్రాంచ్ కాలువకు 5 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చికెన్ ధరలు 12-10-2025

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ లైవ్	:	118
లేయర్ లైవ్	:	122
బ్రాయిలర్ చికెన్	:	214
బ్రాయిలర్ స్కిన్ లెస్	:	236
లేయర్ చికెన్	:	207



చిట్టేడు పీహెచ్‌సీ


కుక్క కరిచిన వ్యక్తికి చికిత్స ఇస్తున్న నర్సు

వైద్యులు లేక విలవిల

కోట: చిట్టేడు పీహెచ్‌సీలో వైద్యసేవలు కుంటుపడ్డాయి. పీహెచ్‌సీలో ఉన్న ఇద్దరు వైద్యులు సమ్మెలో ఉన్నారు. దీంతో ఓపీ సేవలతోపాటు అత్యవసర సేవలకు రోగులు అవస్థలు పడుతున్నారు. చిట్టేడు, కేసవరం, మద్దాలి, ఊనుగుంటపాళెం పంచాయతీల పరిధిలోని 14 గ్రామాల నుంచి ఇక్కడకు వైద్యం కోసం వస్తుంటారు. ప్రతిరోజూ 50పైనే ఓపీ ఉంటుంది. ఇక్కడ ఉన్న ఇద్దరు డాక్టర్లు గత కొద్దిరోజులుగా విధులు బహిష్కరించి సమ్మెలో ఉన్నారు. ఉన్నతాధికారులు కోట సీహెచ్‌సీ నుంచి మరో వైద్యురాలిని ఇక్కడ సర్దుబాటు చేశారు. ఆమె కూడా సెలవు పెట్టడంతో వచ్చిన రోగులకు స్టాఫ్‌నర్సు మాత్రమే వైద్యం అందిస్తున్నారు. డాక్టర్లు లేకపోవడంతో పీహెచ్‌సీకి వచ్చే రోగుల సంఖ్య తగ్గిపోతోంది. పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది సైతం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సమయపాలన పాటించకుండా తూతూ మంత్రంగా వచ్చి వెళ్లిపోతున్నారు.

బ్యాడ్మింటన్‌లో ఎస్‌కేఆర్ ప్రతిభ


విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

గూడూరురూరల్: విక్రమ సింహపురి వర్సిటీ అంతర కళాశాల బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భాగంగా కావలి అంతర కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీలో గూడూరు ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు మునిలక్ష్మి, శ్రావణి ప్రతిభ కనబరిచి రన్నరప్‌గా నిలిచారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివప్రసాద్, విద్యార్థినులు మునిలక్ష్మి, శ్రావణి, పీడీ డాక్టర్ పి.నారాయణరాజులను అభినందించారు.

ప్రపంచ బాలికల దినోత్సవం


మాట్లాడుతున్న సీడీపీఓ జ్యోతి

సూళ్లూరుపేట రూరల్: పట్టణంలోని కోళ్లమిట్ట ఎర్ర బాలెం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ జ్యోతి బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బాలికలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానంలో ఎదగాలని సూచించారు. సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సురేఖ, సౌజన్య పాల్గొన్నారు.

ఘనంగా పెద్దిరెడ్డి పుట్టినరోజు వేడుకలు


మహేంద్రరెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పార్టీ శ్రేణులు

గూడూరురూరల్: మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం వైఎస్సార్‌సీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. నెల్లటూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, జగనన్న సేవా సమితి అధ్యక్షుడు ఊటుకూరు మహేంద్రరెడ్డి, జెడ్పీటీసీ ఊటుకూరు యామిని ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. అదేవిధంగా ఊటుకూరు మహేంద్రరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీలు వెంకటరెడ్డి, వెంకటసుబ్బయ్య, సర్పంచ్ పాలేపు వెంకటమ్మ, గోపాల్, తిరుపాలయ్య, కృష్ణయ్య, రాజశేఖర్, శీనయ్య, మాజీ ఎంపీటీసీ పెంచలరావు, ప్రకాష్, చరణ్ పాల్గొన్నారు.

నేడు డిజిటల్ బుక్ ఆవిష్కరణ

దక్కిలి: మండలంలోని మోపూరు వెల్లంపల్లి మురళీనాయుడు తోటలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ జరగనున్నట్లు వైఎస్సార్‌సీపీ దక్కిలి మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పేర్నాటిని కలసిన నేతలు


పేర్నాటిని సన్మానిస్తున్న నేతలు

కోట: వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడిగా నియమితులైన పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని శనివారం జరుగుమల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు నెల్లూరులోని ఆయన నివాసంలో కలసి ఘనంగా సత్కరించారు. జరుగుమల్లి ఉపసర్పంచ్ ఉలస కస్తూరయ్య యాదవ్, బుజ్జయ్య, మస్తాన్ రాజేష్ పాల్గొన్నారు.

పొలాలుగా మారిన రొయ్యల గుంతలు



చిట్టమూరు : మండలంలో గతంలో రొయ్యలు సాగు చేసి ఆక్వా రైతులు ఓ వెలుగు వెలిగారు. దీంతో రొయ్యల సాగును డాలర్ పంట అని పిలిచే వారు. అయితే ప్రస్తుతం రొయ్యల ధరలు విపరీతంగా పడిపోవడం, పలు రకాల వ్యాధులు చుట్టుముట్టడంతో రొయ్యలసాగుపై రైతులు ఆసక్తి చూపడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారీగా సుంకాలు విధించడంతో అమెరికాకు రొయ్యల ఎగుమతులు తగ్గిపోయాయి. రాష్ట్రంలో సాగు చేసే రొయ్యలు ఎక్కువగా అమెరికాకు ఎగుమతి అవుతాయి. ఎగుమతులు లేకపోవడంతో రొయ్యల ధరలు పతనమయ్యాయి. దీంతో రైతులు రొయ్యలు సాగు చేయలేక రొయ్యల గుంతలను చదును చేసి వరి పండించేందుకు సన్నద్ధమవుతున్నారు. పొలాలను లీజుకు తీసుకున్న రైతులు రొయ్యలు సాగు చేయలేక వదిలేసి వెళ్లిపోతున్నారు. పొలాలను లీజుకు ఇచ్చిన సన్న, చిన్న కారు రైతులు గుంతల్లో రొయ్యలు సాగు చేసే ఆర్థిక స్థోమత లేక సొంత ఖర్చులతో గుంతలను చదును చేసుకుని వరి సాగు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఆరూరు, రాఘవవారిపాళెం, నార్తువరత్తూరు గ్రామాల్లో వేల ఎకరాల్లో రొయ్యలు సాగు చేసిన భూములు ప్రస్తుతం బీళ్లగా మారిపోయాయి.

రక్తదానంతో ప్రాణదాతలు కండి


రక్తదాతలకు సర్టిఫికెట్లను ఇస్తున్న సురేష్‌బాబు, ఆదినారాయణ

గూడూరురూరల్: రక్తదానంతో ప్రాణదాతలు కావాలని చేగువేరా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మండ్ల సురేష్‌బాబు అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ గుండాల ఆదినారాయణ పుట్టినరోజు పురస్కరించుకుని పట్టణంలోని రాజావీధిలో మెడివల్స్ బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, చేగువేరా ఫౌండేషన్ సభ్యులు కలసి 120 మంది రక్తదానం చేశారు. కట్టువపల్లి టీమ్ సభ్యులు అయ్యప్ప, రఘు, పుస్కల్, రత్నం, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయండి

కలువాయి(సైదాపురం): ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్టర్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ 10 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం ఎంబీవీకే విజ్ఞాన్ కేంద్రం, రాఘవయ్య పార్క్ విజయవాడలో జరిగే దశాబ్ద ఐక్యత–భవిష్యత్తు పోరాట సభను విజయవంతం చేయాలని ఏఎస్‌ఏ జేఏసీ రాష్ట్ర నేత తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

లక్ష్మీనరసింహస్వామికి పల్లకీ సేవ


పల్లకీలో విహరిస్తున్న స్వామిఅమ్మవారు

చిల్లకూరు: కలవకొండ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం పల్లకీ సేవ నిర్వహించారు. సాయంత్రం ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి, లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి ఆలయ ఆవరణలో పల్లకీసేవ నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

కూటమి ప్రభుత్వ కుట్రలను అడ్డుకుంటాం


హాజరైన నేతలు


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కిలివేటి, సత్యనారాయణ రెడ్డి, బీరేంద్రవర్మ

– మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట టౌన్: కూటమి ప్రభుత్వ కుట్రలను ప్రజలతో కలసి అడ్డుకుంటామని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రభుత్వ తీరుపై తీవ్రంగా విమర్శించారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం సంజీవయ్యతోపాటు ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి, సూళ్లూరుపేట, గూడూరు నియోజవర్గాల పార్టీ పరిశీలకులు బీరేంద్ర వర్మ, కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డితో కలసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతాల సేకరణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి కూటమి ప్రభుత్వ తీరును విమర్శించారు. సంజీవయ్య మాట్లాడుతూ దేశచరిత్రలో ఎన్నడూలేని విధంగా 17 మెడికల్ కళాశాలలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్మాణం చేపట్టారన్నారు. వాటిని ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. జగనన్న పిలుపు మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజల కోటి సంతకాల కార్యక్రమంతో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. పార్టీ శ్రేణులు కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, ఎంపీపీలు కురుగొండ ధనలక్ష్మి, గడ్డం అరుణరెడ్డి, అనిల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి, ఒట్టూరు కిషోర్‌యాదవ్, మండల కన్వీనర్లు పాదర్తి హరినాథ్ రెడ్డి, రాహుల్ రెడ్డి, ఆర్ముగం, నేతలు బైనా మల్లిఖార్జునరెడ్డి, కట్టా భవాని, దారా రవి, షక్ షబ్బీర్, ఈదా రత్నశ్రీ, పేర్నాటి రాహుల్ పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు అమలు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న డీపీ పోలయ్య

సైదాపురం: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును అమలు చేయాలని బీసీ డబ్ల్యూ జిల్లా గౌరవాధ్యక్షుడు డీపీ పోలయ్య సూచించారు. సైదాపురం ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్క్యులర్ 1214ను రద్దు చేసి భవ నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులను అమలు చేయాలని సూచించారు. ఈనెల 13న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. ఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష కార్యర్శులు కె.రమేష్, కె.చెంగల్‌రావు, బీసీ డబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. నవకోటి, ఎం అనీల్, నేతలు రత్నం, పంతగిరి రత్నయ్య పాల్గొన్నారు.

అన్నదానం


అన్నదానం చేస్తున్న ఉభయదారులు

నాయుడుపేటటౌన్: విన్నమాల గ్రామంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఉభయదారులుగా అత్తికాయల సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి దంపతులు, ధనుంజయలు వ్యవహరించి భారీ అన్నదానం చేశారు.

కవచం లాంటిది డిజిటల్ బుక్


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

కలువాయి(సైదాపురం): మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రూపొందించిన డిజిటల్ బుక్ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు రక్షణ కవచంలా నిలుస్తుందని కలువాయి మండల కన్వీనర్ ఎం.కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ శ్రేణుల సమక్షంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను జెడ్పీటీసీ సభ్యుడు అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి, సొసైటీ మాజీ అధ్యక్షుడు చల్ల సుబ్బరామిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ముందుగా బస్టాండ్‌లో దివంగత నేత వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వైఎస్సార్‌సీపీ పార్టీ శ్రేణులకు జరుగుతున్న అన్యాయాన్ని, అరాచకాలను డిజిటల్ బుక్‌లో అప్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు అందరూ డిజిటల్ బుక్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ డి.పెంచలమ్మ, నేతలు మేకపాటి రాజారెడ్డి, సన్నపునేని శ్రీనివాసులునాయుడు, మోహన్‌రెడ్డి, చిన చెంచురెడ్డి, రాఘవేంద్ర, ప్రసాద్, కార్తీక్, నవీన్, రామయ్య, అంజయ్య, జయకుమార్, ఎస్.వెంకటేశ్వర్లు, షేక్‌బాబు,రమణయ్య పాల్గొన్నారు.

కమనీయం..కల్యాణం



మండలంలోని పెంచలకోన క్షేత్రంలో శనివారం పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మీల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం 10 గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నిత్యకల్యాణ మండపంలో కొలువుదీర్చి ఆభరణాలు, పుష్పాలతో అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలతో కల్యాణం నిర్వహించారు. సాయంత్రం స్వామిఅమ్మ వార్లను తిరుచ్చిలో సహస్ర దీపాలంకరణ మండపంలోకి తీసుకొచ్చి అర్చకులు ఊంజల్ సేవ నిర్వహించారు.

- రాపూరు